నీటి పారుదల -విద్యుచ్ఛక్తి

1. వరద కాలువలు పూర్తిగా _____ పై ఆధారపడి ఉంటాయి.
2. చెరువుల ద్వారా నీటిపారుదల ఎక్కువగా ఉన్న ప్రాంతం _____.
3. జీవ కాలువల్లోకి నీరు _____ ద్వారా లభిస్తుంది.
4. భారతదేశంలో చెరువులు ఎక్కువగా ఉన్న రాష్ట్రం _____ .
5. వరద కాలువ _____ కాలంలో మాత్రమే నీటిని సరఫరా చేస్తుంది.
6. భాక్రానంగల్ పథకం _____ రాష్ట్రంలో ఉంది.
7. కోసీ పథకం ప్రయోజనాలను _____ దేశాలు పొందుతున్నాయి.
8. దామోదర్ పథకాన్ని _____ నిర్వహిస్తోంది.
9. హీరాకుడ్ పథకం _____ నదిపై నిర్మించారు.
10. తుంగభద్ర పథకం _____ రాష్ట్రాల ఉమ్మడి పథకం.
11. భారతదేశంలో _____ వర్షపాతమే వ్యవసాయానికి మూలాధారం.
12. అత్యధిక నీటి పారుదల సాంద్రత ఉన్న రాష్ట్రం _____.
13. జల విద్యుచ్ఛక్తిని _____ అని కూడా అంటారు.
14. నీటి పారుదల సాంద్రత అంటే _____.
15. బహుళార్ధసాధక ప్రాజెక్ట్ అంటే _____.

జవాబులు

1. వరదనీరు; 2. దక్కన్ పీఠభూమి; 3. ఆనకట్టల; 4. ఆంధ్రప్రదేశ్; 5. వర్షాకాలం; 6. హిమాచల్‌ప్రదేశ్; 7. భారత్, నేపాల్; 8. దామోదర్‌లోయ అధికార సంస్థ; 9. మహానది; 10. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక; 11. రుతుపవన; 12. పంజాబ్; 13. తెల్లబొగ్గు; 14. ఒక ప్రాంతంలో మొత్తం సాగయ్యే భూమికి, అన్ని రకాల నీటి పారుదల కింద ఉన్న భూమికి మధ్య ఉన్న శాతం; 15. అనేక ప్రయోజనాలను చేకూర్చే నదీలోయ పథకం.

ముఖ్య ప్రశ్నలు

4-మార్కులు

1. బహుళార్థసాధక ప్రాజెక్ట్ అంటే ఏమిటి? దాని ముఖ్య ఆశయాలను పేర్కొనండి?
2. భారతదేశంలో నీటి పారుదలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఏమిటి?
3. భారీ, మధ్య తరహా, చిన్న నీటిపారుదల పథకాల మధ్య భేదమేంటి?

2-మార్కులు

1. జీవ, వరద కాలువల మధ్య భేదమేంటి?
2. జల విద్యుచ్ఛక్తి అభివృద్ధికి తోడ్పడే మూడు ముఖ్య ప్రాంతాలేవి?

1-మార్కు

1. నీటి పారుదల సాంద్రత అంటే ఏమిటి?